keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

ఆదివారం 16, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# పొద్దుగూకే టైమొచ్చింది!

## మా గూటి పక్షులకు స్వాగతం పలుకుతున్నా..!!

- ప్రజలందరి దీవెనలతో రామరాజ్యం తీసుకొస్తా
- మళ్లీ చెబుతున్నా ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వను
- చింతకాని, ముదిగొండ క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవ సభల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో






## భారత రాజ్యాంగం

# సర్వోత్కృష్ట చట్టం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు
- మానేరు లా కాలేజీలో 'భారత రాజ్యాంగం' అనే అంశంపై సెమినార్

**ఖమ్మం, ఏప్రిల్ 15-కెరటం న్యూస్:**

నగరంలోని మానేరు లా కాలేజీలో శనివారం న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం, మానేరు లా కాలేజ్ సంయుక్తంగా 'భారత రాజ్యాంగం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశానికి సర్వోత్కృష్ట చట్టంమని, భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందని అన్నారు. ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించిందని, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, మిగతా 2లో..

## రానున్న ఎన్నికల్లో పాలేరు నుంచే

# పోటీ చేస్తాం..

సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్

2వ పేజీలో..



# మానవత్వం పరిమళించింది

- చీమలపాడు బాధితులకు అన్నీ తానైన నామ
- క్షతగాత్రులను చూసి చలించి.. కన్నీళ్ల పర్యంతమైన నామ
- ప్రాణాలు కాపాడాలనే తపన
- దగ్గరుండి వైద్య సేవలు
- సందీప్‌ను కాపాడేందుకు మరింత తాపత్రయం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఏదైనా జరిగితే నాకెందుకులే ..ఎవరెక్కడ పోతే మనకెందుకను కుని తప్పించుకు పోయే వారున్న ఈ రోజుల్లో.. ఎంపీ నామ నాగేశ్వ రరావు చీమలపాడు ఘటన బాధితుల పట్ల చూపిన ఆదరణ, ప్రేమ ప్రశంసలందుకుంటోంది...చీమలపాడు ఘటనలో తీవ్రంగా గాయప డిన వారిని ఆదుకోవడం లోను, క్షతగాత్రుల పట్ల ఎంపీ చూపించిన శ్రద్ధ అందర్నీ ఆశ్చర్య మిగతా 2లో..







# పొద్దుగూకే టైమొచ్చింది!



ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 15-కెరటం న్యూస్ :

పొద్దుగూకే టైమొచ్చింది.... మా గూటి పక్షులకు స్వాగతం పలుకుతున్నా.... నేడో రేపో వారందరూ మా గూటికి చేరడం ఖాయమని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండ మండలాల్లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాలను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలందరి దీవెనలతో ... ఆశీస్సులతో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పదికి పది సీట్లు గెలుస్తామని.... రామరాజ్యాన్ని తీసుకు వచ్చి సుపరిపాలనను అందిస్తానని... ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. మళ్లీ మళ్లీ చెబుతున్నా ఒక్కరంటే ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అసెంబ్లీ గేటు తాకనివ్వనని ప్రతినబూనరు. అన్ని పథకాల లాగానే దళితబంధు పేరుతో దళిత సోదరులను మభ్య పెట్టారని విమర్శించారు. పార్టీలకతీతంగా కార్యక్రమానికి హాజరైన వారందరికీ ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా అధికార పార్టీ నేతలు ఎంత హీనంగా చూశారు... శీనన్న ఏ విధంగా మిమ్మల్ని అక్కున చేర్చుకున్నాడనే విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. శీనన్న మాటల మనిషి కాదనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని సీఎం కేసీఆర్ ని గద్దె దించాల్సిందేనని పేర్కొన్నారు.

# భారత రాజ్యాంగం సర్వోత్కృష్ట చట్టం

(మొదటిపేజీ తరువాయి..)

వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో రాజ్యాంగం ద్వారా తెలుస్తుందన్నారు. రాజ్యాంగంలో పీఠిక గుండె వంటిదని, రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధుల గురించి ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం అందరికీ అందేలా చూడాలన్నారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా అనునిత్యం నేర్చుకుంటూనే ఉండాలన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా మన నుండే మార్పు మొదలవాలన్నారు. సమాజాన్ని భ్రూణ హత్యలు,వరకట్నం లాంటి సాంఘీక దురాచారాలు పట్టి పీడిస్తున్నాయని వీటిని రూపుమాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సేవ దయాగుణం కలిగి ఉండి సమాజానికి ఉపయోగపడాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని వాటిని సాధించడానికి ఎంతగానో కృషి చేయాలన్నారు. కష్టపడడంతోనే ఫలితం సాధ్యమవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు న్యాయవిద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ కార్యదర్శి మహమ్మద్ జావిద్ పాషా, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు, కళాశాల చైర్మన్ యూనస్ సుల్తాన్, న్యాయవాదులు స్వామి రమేష్, పాపారావు, ఇమ్మడి లక్ష్మీనారాయణ, సింగం జనార్ధన్, మోహన్ రావు, రత్నాంబ, జయప్రకాష్, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

### రానున్న ఎన్నికల్లో పాలేరు నుంచే

# పోటీ చేస్తాం..

### సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్

నేలకొండపల్లి, ఏప్రిల్ 15-కెరటం న్యూస్ :

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవన్లోని గొడవర్తి రామయ్య పాపినేని నారాయణల మీటింగ్ హాలులో అనాసాగరం జోన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్, సిపిఐ, సిపిఐఎం పార్టీల పొత్తులలో భాగంగా పాలేరు తమకు మొదటి ప్రాధాన్యత కలిగిన సీటని లేనిపక్షంలో కార్యకర్తలు త్యాగాలకు సిద్ధపడాలన్నారు. ఎవరికీ పాలేరు సీటు కేటాయించిన పొత్తు ధర్మం తప్పక పాటించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. దేశంలో మతోన్మాద బిజెపిని ఇంటికి సాగనంపడం కోసం రాబోయే ఎన్నికలలో సిపిఎం, సిపిఐ, టిఆర్ఎస్ పార్టీలతో కలిసి పొత్తుల అవగాహన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, నాయకులు సిరికొండ ఉమామహేశ్వరి, మారుతి కొండలరావు, భూక్య కృష్ణ, పాపినేని బాబు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాయల రవి, కూరపాటి ప్రసాద్ మందడి కోదండ రామారావు, దండ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించింది

(మొదటిపేజీ తరువాయి..)

చకితుల్ని చేసింది. ఘటన జరిగిన దగ్గర నుంచి బాధితులకు అన్నీ తానయ్యాడు... కుటుంబ సభ్యుడిగా వారిలో కలిసిపోయి, వారికి సేవలందిస్తున్నారు నామ నాగేశ్వరరావు ....ఘటన జరిగిన రోజే ఆయన మనసు కాకా వికలమైంది... ఘటనా స్థలంలోనే చలించిన మనసుతో ఆందోళ చెందారు.. ప్రభుత్వ ఆస్పత్రి, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని , గుండెలవిసెలా విలపిస్తున్న వారి కుటుంబ సభ్యులను, వారి పిల్లలను చూసి నామ నాగేశ్వరరావు ఎంతో చలించిపోయారు...ఒకానొక సందర్భంలో ఆయన కంట కన్నీళ్లు జాలు వారాయి...ఏమిటీ కాల వైపరిత్యమంటూ గుండెల్లో దిగాలు పడ్డారు నామ... క్షతగాత్రులకు మెరుగైన వైద్యమే లక్ష్యంగా నామ అది నుంచి ఆరాట పడుతున్నారు. కలెక్టర్ తోను, వైద్యాధి కారులతోను, రాష్ట్ర ముఖ్యమంత్రి తోను ఒక వైపు మాట్లాడుతూనే మరోవైపు క్షతగాత్రులను ఆదుకునేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు.హైదరాబాద్ తరలించిన సందీప్ ను బతికించేందుకు ఎంపీ నామ నాగేశ్వరరావు చేయని ప్రయత్నం లేదు.. అతని భార్య మామిని, కొడుకు కృష్ణ ఏడ్పులకు నామ మరింత చలించిపోయారు...మాకెవరూ లేరు... ఇక మాకెవరు దిక్కంటూ విలపించడం నామను హృదయంతరాలను కదిలించింది... అందుకే నామ క్షతగాత్రులకు నేనున్నానని పూర్తి భరోసా ఇచ్చారు...ఆఘమేఘాల మీద రాత్రికి రాత్రే హైదరాబాద్ తరలించేందుకు అంబులెన్స్ లు ఏర్పాటు చేయించడం తో పాటు వారి వెంటే వెళ్లి నిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను చేర్పించడం ఆయనలోని మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమని చెప్పవచ్చు.నిమ్స్ లో వైద్యాధికారులతో మాట్లాడి, దగ్గరుండి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా శ్రమిస్తున్నారు.. అయినా సందీప్ మృత్యువాత పడడం నామను తీవ్రంగా బాధించింది. చేతిలో చిల్లి గవ్వ లేదని సందీప్ భార్య చెప్పగానే నామ వెంటనే ఆమెకు రూ.50 వేలు తీసి, చేతిలో పెట్టిన మానవతావాది నామ నాగేశ్వరరావు....నామ చేసిన అవిరళ కృషి ఫలితంగా మిగతా క్షతగాత్రులకు ప్రాణా పాయం తప్పింది...ఘటన జరిగిన దగ్గర నుంచి క్షతగాత్రులందరి ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా నామ వెంపర్లాడారు... ఇలాంటి బాధ్యత గల మానవతావాది ఎంపీ గా దొరకడం మన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల అదృష్టమని చెప్పవచ్చు.



# చీమలపాడు ఘటన ఘటన దురదృష్టకరం

## మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు ఇవ్వాలి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

## మృతుల కుటుంబాలకు కూనంనేని పరామర్శ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా జరిగిన దురదృష్టకర ఘటనలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. శనివారం కారేపల్లి మండలం చీమలపాడు ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. ప్రతి కుటుంబానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని నలుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమైన విషయమన్నారు. ప్రభుత్వం ఈ ఘటనకు సంబంధించి అలసత్వానికి తావులేకుండా వ్యవహరించాలన్నారు. కుటుంబాల స్థితిగతులను చూస్తుంటే అంతా పేద, గిరిజన కుటుంబాలకు చెందిన వారేనని సాంబశివరావు తెలిపారు. ఘటన తీరు హృదయ విదారకంగా ఉందన్నారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి సిపిఐ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కారేపల్లి మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి, నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.



# సీనియర్ పువ్వాడ ను పరామర్శించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, కెరటం న్యూస్**

గత రెండు వారాలుగా అస్వస్థతకు గురై హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ జాతీయ నాయకులు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి తండ్రి పువ్వాడ నాగేశ్వర రావు ని శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు అరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న చికిత్స వివరాలను మంత్రి హరీష్ కి వైద్యులు వివరించారు. త్వరగా కోలుకుని మంచి ఆరోగ్యంతో తిరిగి మా మధ్యకు రావాలని ఆకాంక్షిచారు.




# సామాజిక న్యాయాన్ని రక్షించాలని కోరుతూ నేడు కార్మిక ప్రదర్శన

**ఖమ్మం గాంధీ చౌక్, కెరటం న్యూస్**

అంబేద్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా సిఐటియు ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వాక్ ఫర్ సోషల్ జస్టిస్ సామాజిక న్యాయాన్ని రక్షించాలని కోరుతూ ఈరోజు సిఐటియు ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది అనంతరం భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం విలువలు పేద ప్రజలకు కార్మికులకు దక్కటం లేదని ఆరోపించారు దేశ జనాభాలో 70 శాతం మంది పైగా ఉన్న దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతులు వారు ముఖ్యంగా కార్మిక వర్గాల ఆర్థిక సామాజిక దోపిడికి గురవుతున్నారన్నారు అదేవిధంగా కుల నిర్మూలన కుల వివక్ష సామాజిక న్యాయం కోసం పోరాడకుండా భారతదేశంలో వర్గ ఐక్యతను సాధించలేమన్నారు నేడు అధికారంలో ఉన్న బిజెపి దాని ఆర్ఎస్ఎస్ సంఘపరివార శక్తులకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ ముస్లింలు క్రిస్టియన్లు మైనార్టీ మతస్తులపై దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు అందుకని బిఆర్ అంబేద్కర్ కళల కన్నా సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు సిఐటియు జిల్లా నాయకులు బండారు యాకయ్య వజినేపల్లి శ్రీనివాసరావు, ఐద్వా నాయకురాలు పత్తిపాక నాగ సులోచన డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు, సిఐటియు నాయకులు మద్దిసత్యం, ఎర్ర మల్లికార్జున్, మండల వీరస్వామి, భూక్య సుభద్ర,పిరయ్య, హెచ్ బుజ్జి నల్ల మాస వీరస్వామి, పంది స్వామి, మీనాల మల్లికార్జున్, పాల్గొన్నారు.

# పల్లా కిరణ్ కుమార్..

# ఔదార్యం



## పుట్టినరోజును పురస్కరించుకొని నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు చీరలు పంపిణీ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో పల్లా కిరణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్ని కులాల, మతల నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు, చీరలు మరియు నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా లను పంపిణీ చేశారు . తన తండ్రి పల్లా జాన్ రాములు అడుగుజాడల్లో నడుస్తూ నలుగురికి సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా ఉంటూ తన తండ్రి ఆశయ సాధనకే కృషి చేస్తున్నాడు అని తెలిపారు. తన పుట్టినరోజు వేడుకలను ఇంతమంది ప్రజల ముందు చేసుకోవడం చాలా ఆహ్లాదకరంగా ఉందని పేర్కొన్నారు. తన తండ్రి ఎప్పుడూ చెప్తుండేవారని జీవితంలో నలుగురికి ఉపయోగపడుతూ వారి మన్నెలను పొందినప్పుడే జీవితానికి సాదికారత లభిస్తుందని. అలాగే ఈ రంజాన్ పండుగను ముస్లిం సోదరులందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని కులాల, నిరుపేద మహిళలకు సుమారుగా 250 మందికి పంపిణీ చేశారు . భగవంతుని దయా కృపతో ఎవరి దగ్గర నుండి రూపాయి ఆశించకుండా తన సొంత నిధులతో గత 15 సంవత్సరాల నుండి విద్యా , వైద్య పలు రూపంలో సేవా కార్యక్రమాలు చేపట్టారని అలాగే అలాగే కరోనా టైం లో కూడా ఎంతో మందికి సహాయం అందించారని అన్నారు.





# అబ్బూరి రామకృష్ణ గారి సేవలు చిరస్మరణీయం

**ఆత్కూరు గ్రామంలో ఘనంగా మాజీ సర్పంచ్**

**అబ్బూరి రామకృష్ణ ప్రధమ వర్ధంతి**

**అబ్బూరి రామకృష్ణ కి నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మండల బీఆర్ఎస్ నాయకులు**

వనం నాగయ్య, కెరటం న్యూస్



మధిర మండలం, ఆత్కూరు గ్రామంలో శనివారం నాడు మాజీ సర్పంచ్ అబ్బూరి రామకృష్ణ గారి ప్రధమ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు గారు, రాష్ట్ర సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గారు హాజరై పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు అలానే వారి కుమారులు అబ్బూరి రామన్, పవన్ తో మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ గా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు పలు హోదాల్లో ఆయన ప్రజా సేవలో నిరంతరం ఉండేవారని కొనియాడారు కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాలయం లో పూజా కార్యక్రమంలో పాల్గొన్న విజయ భాయి

**కారేపల్లి,16 ఏప్రిల్ ( కెరటం న్యూస్)**



పురాతన శివాలయం 60.వ వార్షకోత్సవం సందర్బంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ శివాలయాన్ని పొంగులేటి అనుచరులు భానోతు విజయా భాయి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ స్రవంతి, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరావు, ఎండీ హనీఫ్, అదెర్ల ఉపేందర్, భూక్యా మాన్ సింగ్, గుంపైడి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# షోకాజ్ నోటీసుల జారీ అప్రజాస్వామ్యికం

## యుయస్పీసిఖమ్మం జిల్లా స్టీరింగ్ కమిటీ

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

స్పాట్ విధులకు హాజరు కాని తెలుగు, హిందీ, ఇంగ్లీషు సబ్జెక్టుల ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని యుయస్పీసి ఖమ్మం జిల్లా స్టీరింగ్ కమిటీ తీవ్రంగా ఖండించింది. అనారోగ్యం, ఇతర కారణాల వల్ల స్పాట్ కు హాజరు కాలేమని మినహాయింపు కోరుతూ ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారని అట్టి దరఖాస్తులను కనీసం పరిశీలించ లేదని , స్పాట్ విధులను కేటాయించటంలో అనేక పొరపాట్లు జరిగాయని స్టీరింగ్ కమిటీ విమర్శించింది. స్పాట్ విధుల్లో ఉన్న వారికి కూడా నోటీసులు జారీ చేశారని, స్పాట్ ఉత్తర్వులు రాని వారికి కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయడం జిల్లా విద్యాశాఖకే చెల్లిందని జిల్లా స్టీరింగ్ కమిటీ విమర్శించింది.



ఇష్టం వచ్చినట్లు స్పాట్ విధులు కెటాయించారని, కటాఫ్ తేదీలు ప్రకటించలేదని, తీవ్ర అసౌకర్యాల నడుమ ఉపాధ్యాయులు స్పాట్ విధులకు హాజరవుతున్నారని , ఇలా షోకాజ్ నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం తగదని జిల్లా స్టీరింగ్ కమిటీ ఒక ప్రకటనలో హితవు పలికింది. పోయిన సంవత్సరం స్పాట్ లో పాల్గొన్న ఇంగ్లీషు, గణిత ఉపాధ్యాయులకు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసింది. ఇటువంటి తొందరపాటు దుందుడుకు చర్యలు మంచిది కాదని హితవు పలింకింది. ఇప్పటికైనా సంయమనం తో వ్యవహరించి ఏకపక్షంగా జారీ చేసిన షోకాజ్ నోటీసులు వెనుకకు తీసుకోవాలని స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం నాడు డిఈఓ సోమశేఖర్ శర్మను కలిసి ప్రాతినిధ్యం చేసి చర్చించడం అయింది. ప్రాతినిధ్యం చేసిన వారిలో యుఎస్పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పారుపల్లి. నాగేశ్వరరావు ,విజయ్, బుర్రి. వెంకన్న, ఎన్ వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ నాయక్, నాగుల్ మీరా తదితరులున్నారు.

# మంచిర్యాల సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

## జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



మంచిర్యాల సత్యాగ్రహ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా అశేష జనవాహినితో నిండి పోయిందని తెలిపారు. యావత్ దేశం అంతా కాంగ్రెస్ వైపే చూస్తుందనడనికి మంచిర్యాల సభే నిదర్శనం అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన కుటుంబంపై నేడు మోడీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో లీకేజీలతో, దేశంలో లోక్కర్ స్కాం తో ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి రాగానే తక్షణమే పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయడం జరిగుతుందని, రెండు లక్షల రూపాయల వరకూ రైతు రుణ మాఫీ చేస్తామని, సొంత ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయల వరకూ ప్రభుత్వం అందజేస్తుందని కాంగ్రెస్ అధిష్టానం తెలిపినట్లు పేర్కొన్నారు.

# భారత రాజ్యాంగం అనే అంశంపై సెమినార్

**ఖమ్మం, ఏప్రిల్ 15: కెరటం న్యూస్**

నగరంలోని మానేరు లా కాలేజీలో శనివారం న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం, మానేరు లా కాలేజ్ సంయుక్తంగా ' భారత రాజ్యాంగం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశానికి సర్వోత్కృష్ట చట్టంమని, భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందని అన్నారు. ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించిందని, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో రాజ్యాంగం ద్వారా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ కార్యదర్శి మహమ్మద్ జావిద్ పాషా, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు, కళాశాల చైర్మన్ యూనస్ సుల్తాన్, న్యాయవాదులు స్వామి రమేష్, పాపారావు, పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులు రద్దు చేయాలి





## టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో నిర్వహించతలపెట్టిన సమ్మర్ క్యాంపులను రద్దు చేయాలని టీఎస్ యుటిఎఫ్ గురుకుల సబ్ కమిటీ డిమాండ్ చేసింది. ఈరోజు జిల్లా వ్యాప్తంగా అన్ని బిసి గురుకుల పాఠశాలల్లో ఈ మేరకు ప్రిన్సిపాల్స్ కు వినతి పత్రాలు సమర్పించింది. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలల,కళాశాలల రాష్ట్ర కో-కన్వీనర్ లివింగ్స్టన్, టియస్ యుటి యఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ. నాగమల్లేశ్వరరావు , పారుపల్లి. నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల్లో ఏర్పాటు చేయ తలపెట్టిన సమ్మర్ క్యాంపులను రద్దు చేయాలని, ఉపాధ్యాయుల అంగీకారం లేకుండా బలవంతంగా క్యాంపులు నిర్వహించరాదని డిమాండ్ చేశారు. ఈనెల 17వ తేదీన భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించను న్నామని ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 20వ తేదీన సామూహిక సెలవు పెట్టి గురుకుల కార్యదర్శి కార్యాలయాన్ని ముట్టడి స్తామని ఈ సందర్భంగా వారు పోరాట కార్యక్రమ వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా గురుకుల బాధ్యులు అన్నమనాయుడు, స్వర్ణలత , ఆయా గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తునికాకు బోనస్ బకాయిలు చెల్లించకపోతే తునికాకు కోసేది లేదు

## రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న మాజీ ఎంపీ మీడియం బాబురావు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 15 దుమ్ముగూడెం :**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తునికాకు కార్మికులు తమ శ్రమను ధారబోసి ఆకులు సేకరించి ప్రభుత్వానికి ఆదాయం తెచ్చి పెడుతూ ఉండగా ఈ తునకకు అమ్మకాల ద్వారా వచ్చే బోనస్ డబ్బులను గత అనేక సంవత్సరములుగా తునికాకు కార్మికులకు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని ప్రస్తుతం తునికాకు సేకరణ పనులు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయని తిను కాకు కార్మికులకు రావలసిన బోనస్ పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఈ ఏడాది తురికాకు సేకరణ నిలిపివేస్తామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు దుమ్ముగూడెం మండలం లో ములకపాడు సెంటర్లో ఉన్న యలమంచి సీతారామయ్య భవనం లో సిపిఎం పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగి%శీ%ది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మీడియం బాబురావు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి ఇప్పటివరకు 2016 నుండి 2022 వరకు ఏడు సంవత్సరాల పాటు తునికాకు కార్మికులకు రావలసిన తుని కాకు బోనస్ వెంటనే విడుదల చేయాలని తునికాకు కార్మికుల బ్యాంక్ అకౌంట్లోకి బోనస్ డబ్బులు పడితేనే ఆకు సేకరిస్తారని లేదంటే తునికాకు కోసేదే లేదని ప్రభుత్వాన్ని ఫారెస్ట్ అధికారులను హెచ్చరిక చేశారు పోడు భూముల అక్కుపత్రాలు ఇస్తామని సర్వే చేసి నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు పట్టాలు ఇవ్వడం లేదని వెంటనే సాగు చేస్తున్న సర్వే చేసిన ప్రతి ఆదివాసి కుటుంబాలకు అక్కుపత్రాలు ఇవ్వాలని సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వలన నష్టపోయినటువంటి భూములకు 13 భూ సేకరణ చట్టం ప్రకారం ఒకటికి మూడు రెట్లు పరిహారం చెల్లించాలని ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్య సరుకులు ధరలను వెంటనే తగ్గించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య కొరసా చిలకమ్మ మర్మం సమ్మక్క కూరం వీరభద్రం ఖాదర్ బాబు సరియం ప్రసాద్ సర్పంచ్ లు తోడం తిరుపతిరావు పునెం కనకదుర్గ మీడియం జయ బోల్లి సత్యనారాయణ కుమారికుంట్ల సాంబశివరావు సోడే రాంబాబు ప్రసాద్ కాక కృష్ణ మహమ్మద్ బేగ్ సొసైటీ డైరెక్టర్ కొమురం భద్రమ్మ సున్నం వెంకటేశ్వర్లు అర్జున్ పాల్గొన్నారు

# చీమలపాడు బాధితులకు ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

## మరణించిన వారికి క్షతగాత్రులకు ప్రభుత్వ పరిహారం పెంచాలి

## జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

**కారేపల్లి, కెరటం న్యూస్**





చీమలపాడు టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం దుర్ఘటన బాధితులను కుటుంబాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలు గిరిజన మరియు కడు పేద కుటుంబాలని కూలి నాలి చేసుకుని బ్రతికెళ్ల తీసుకొని వారి పిల్లలను చదివించారని పిల్లల విద్యార్థి ఆరాధన బట్టి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని కోటి రూపాయలు చేయాలని క్షతగాత్రులకు 50 లక్షలు ఇచ్చి మంచి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటన పట్ల,బాధితులకు అందిన వైద్యం పట్ల బాధిత కుటుంబాల సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే చీములపాడు దుర్ఘటనపై సమగ్ర నిష్పక్షపాత విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం,కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ,కొండ బోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర,మండల కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జా రామారావు,ధరావత్ సైదులు,కమిటీ సభ్యులు వల్లబోయిన కొండలరావు, శాఖ కార్యదర్శి రేమల్ల వీరస్వామి,సురభాక సర్వయ్య,ఏరిపోతు భద్రయ్య,ఏరిపోతు నాగయ్య,ఎస్ కే చిన్న సైదులు,ధరావత్ సంతు, మాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు టిక్కెట్టు ఎవరికిచ్చినా త్యాగాలకు సిద్ధం కండి

**సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు అమరజీవి డేగల సైదయ్యది శారీరక మరణమే తప్ప భావజాలం బతికే ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో డేగల సైదయ్య 27వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామ సరిహద్దు వద్ద తమ్మినేని వీరభద్రంకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అభిమానులు, పెద్ద ఎత్తున మహిళలు, డప్పు వాయిద్యాలు, కోలాట దళాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎదురేగి వీర తిలకం దిద్ది హారతులు ఇచ్చి స్వాగతించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ లాల్ పాషా అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ మనిషి పుట్టడం మరణించడం సహజమేనని ప్రజల మనసుల్లో జీవించడం గొప్ప విషయం అన్నారు. అటువంటి అరుదైన అవకాశం దక్కించుకున్న డేగల సైదయ్య ధన్యజీవి అన్నారు. సైదయ్య జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. బురదలో ఉన్న పాత కోరట్లగూడెం గ్రామాన్ని గ్రామస్తుల సహకారంతో రహదారి సౌకర్యం కలిగిన ప్రదేశానికి మార్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలో కీలక భూమిక పోషించారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద కార్పొరేట్ విధానాలతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. బిజెపి కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రాంతీయ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ వ్యవస్థాపకులు ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. అటువంటి బలమైన వ్యక్తి,



పార్టీతో వామపక్షాలు కలిసి బిజెపి కుట్రలను తిప్పికొడతామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీతో వామపక్షాల పొత్తు ఖాయమన్నారు. పొత్తుల్లో భాగంగా పాలేరు నియోజకవర్గం టిక్కెట్టు సిపిఎంకు మొదటి ప్రాధాన్యత కలిగినదిగా తేల్చి చెప్పారు. ఏది ఏమైనా టిక్కెట్టు ఎవరికి వచ్చిన మూడు పార్టీల కార్యకర్తలు త్యాగాలకు సిద్ధపడి పాలేరు నియోజకవర్గాన్ని గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. డేగల సైదయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపుని చ్చారు. అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బాధపడుతున్న పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, కట్టెకోల వెంకన్న, భూక్య కృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, రాసాల నవీన్, ఇంటూరి అశోక్, గ్రామ సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, ఉపసర్పంచ్ వాసంశెట్టి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ గోళ్ళ పుల్లయ్య, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మంకెనపల్లి రాము, సిపిఐ(ఎం) గ్రామ నాయకులు గాదె వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్, డేగల హరి ప్రసాద్, గురజాల వెంకటేశ్వర్లు, మంకెనపల్లి క్రాంతి కిరణ్, సిరికొండ వెంకట్రావమ్మ, చల్లగుండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు బాధితులకు 50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం వల్లనే నలుగురు దుర్మరణం**

**ప్రాణనష్టానికి కారకులైన ఎమ్మెల్యే, ఎంపీలపై కేసు నమోదు చేయాలి**

**విలేకరుల సమావేశంలో జనసేనపార్టీ ఖమ్మం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ డిమాండ్ చేశారు**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అతి ఉత్సాహంతో ఎటువంటి నియమ నిబంధనలు, జాగ్రత్తలు పాటించకుండా, అనుమతులు తీసుకోకుండా బాణాసంచ పేల్చి నలుగురు దుర్మరణం చెందడానికి కారకులైన ప్రజాప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యే, సంబంధిత నాయకులపై తక్షణమే కేసులు నమోదుచేసి బాధిత కుటుంబాలకు, క్షతగాత్రులకు పేపర్ ప్రకటనలతో కాలయాపన కాకుండా తక్షణమే మరణించిన కుటుంబాల వారికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, మూడు ఎకరాల భూమి, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏర్పాటుచేసి, క్షతగాత్రులకు మంచి వైద్యం అందించాలని జనసేన పార్టీ ఖమ్మం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ మిర్యాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఖమ్మం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం పేరుతో తమబలం ఎక్కువని నిరూపించుకునేందుకు మద్యం, డబ్బు ప్రలోభాలతో మందిని తరలించి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, జాగ్రత్తలు పాటించకుండా అతి ఉత్సాహంతో బాణాసంచ పేల్చి ప్రాణ నష్టానికి కారుకులయ్యారని ఆరోపించారు. ప్రమాదం జరిగిన రోజునే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రాష్ట్ర, జిల్లా నాయకత్వం బాధితులను పరామర్శించి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని పవన్ కళ్యాణ్ తో వీడియో కాల్ లో మాట్లాడించి భరోసా కల్పించారన్నారు. క్షతగాత్రులకు బాధిత కుటుంబాల వారికి న్యాయ జరిగేంతవరకు న్యాయపోరాటం చేసైనా వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు మిరియాల జగన్మోహన్, డేగల రామచంద్రరావు, మేడబోయిన కార్తీక్, యాసంనేని అజయ్ కృష్ణ, కట్టా రామకృష్ణ, పుల్లారావు, తాళ్లూరి డేవిడ్, ఖమ్మం నగర నాయకులు విజయకుమారి, దేవేందర్, స్రవంత్, శ్రీకాంత్, హరి, రాకేష్, ఉపేందర్, వరప్రసాద్, నాగుల్ మీరా, సతీష్, నరసింహారావు, ఆథిక్, బాలకృష్ణ, నవీన్, నాగరాజు, మనోజ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీలను తరలిస్తున్న బొలెరో బోల్తా

**యువతి మృతి**

**20 మందికి గాయాలు**

**కెరటం న్యూస్ ఏప్రిల్ 15 దుమ్ముగూడెం :**



చత్తీష్ ఘడ్ రాష్ట్రం కిష్టారం ప్రాంతం నుండి మిరప కాయ కోతలకు వలస కూలీలను తరలిస్తున్న బొలెరో అదుపుతప్పి బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న కూలీలలో ఒకరైన తునికి వాణి 18 మృతి చెందగా 20 మందికి గాయాలైన సంఘటన దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామంలో శనివారం ఉదయం జరిగింది ఈ సంఘటన సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే మిరప పండ్లు కోయడానికి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో పలు గ్రామాల నుండి చర్ల మండలంలో పలు గ్రామాల రైతుల వద్దకు వలస కూలీలు కూలికి వెళ్తుంటారు ఈ క్రమంలో కిష్టారం సమీపంలో అమ్మపేట గ్రామానికి చెందిన సుమారు 65 మంది వలస కూలీలు వేకువ జామునే మిరప పండ్లు కోత కూలికి బొలెరోలో బయలుదేరారు ఈ క్రమంలో అతివేగంగా వస్తున్న బొలోరో దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామానికి రాగానే అదుపుతప్పి బోల్తా పడింది ఈ ప్రమాదంలో సుమారు 25 మందికి గాయాలవడంతో హుటాహుటిన భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తరలించి చికిత్స ఇప్పిస్తుండగా ఈ క్రమంలో చికిత్స పొందుతూ తునికి వాని మరణించింది ఈ ప్రమాద ఘటనపై దిమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన వాణి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు మృతదేహం అప్పగించారు ప్రమాద ఘటనపై అందులో ప్రయాణిస్తున్న గాయపడిన కూలీలను వివరాలను అడిగి తెలుసుకుని విచారణ చేస్తున్నారు లిలి పరిమితికి మించిన ప్రయాణకుల్ని ఎక్కించుకొని మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతోనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్న ప్రజలు లిలి చత్తీస్గడ్ రాష్ట్రం నుండి వ్యవసాయ పనుల నిమిత్తం వలస కూలీలను తరలిస్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడి ఒకరు మృతి చెంది పలువురికి గాలైన సంఘటన శనివారం చోటు చేసుకోగా ఆటోలు టాటా మ్యాజిక్కులు బొలెరోలు తరచూ ప్రమాదాలకు గురవుతుండడం ఈ ప్రాంతంలో సర్వసాధారణమైందని పలువురు ఆరోపిస్తున్నారు వ్యవసాయ పనుల నిమిత్తం చర్ల మండలంలో పలువురు రైతులకు కూలీలను తరలించే క్రమంలో 8 మంది ఎక్కవలసిన ఆటోలు ఏకంగా 15 నుండి 20 మందిని టాటా మ్యాజిక్ ఆటోలో 20 నుండి 30 మంది ప్రయాణికులను కూలీలను ఎక్కించి తరలిస్తున్నారు అదే బొలోరోలో అయితే ఏకంగా 50 మంది నుండి 60 మంది దాకా ఎక్కించి తరలిస్తున్నారు పెద్ద నల్లబల్లి చిన్న బండి రేవు సీతానగరం గ్రామాల పరిసర ప్రాంతాలలో ఉదయమే ఈ ఆటోలు టాటా మ్యాజిక్కులు బొలోరోలలో చర్లకు కూలీలను తరలించే విధానం చూస్తుంటే గత 40 ,50 సంవత్సరాల క్రితం ప్రయాణ వాహనాలు అంతంతమాత్రంగా ఉన్న రోజులలో వాహనాల టాపులపై ఎక్కి కూర్చొని ప్రయాణించే రోజులు గుర్తుకు రాక మానదు మహిళలని పురుషులని తేడా లేకుండా ఈ వాహనాల టాపులపై ఎక్కించి ఈ కూలీలను తరలిస్తున్నారు ఈ ఏడాది ఇప్పటికే నాలుగు సార్లు ఈ ఆటోలు మ్యాజిక్కులు బొలోరోలు ప్రమాదం జరగగా అనేకమందికి గాయాలై హాస్పిటల్ పాలన సంఘటనలు జరిగాయి అయినా అటు చర్ల మండలం ఇటు దుమ్ముగూడెం మండలం పోలీసులు మితిమీరిన కూలీలు ప్రయాణికులతో ప్రయాణ రాకపోకలు సాగిస్తున్న వాహనాలను కట్టడి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి కారణాలు ఏమైనా తప్పు ఎవరిదైనా ఇలాంటి ప్రమాదాల్లో తనువు చాలిస్తున్నది మాత్రం బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్న కూలీలదే అవుతుంది ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు అధిక జనాభాతో మితిమీరిన వేగంతో వెళ్తున్న ఆటోలను నియంత్రించాలని విజ్ఞప్తి చేస్తున్నారు